# దాశరథి
# కవితా సమాలోచనం

మాదిరాజు రంగారావు

రసధుని ప్రచురణలు
వరంగల్
2002

# అనుబంధం - లేఖలు

ఇందులో వ్యాసాల్ని గురించి

## మహాకవి దాశరథి స్పందన

కొన్ని లేఖలు మాత్రమే

DASARATHI

90-C, Venkatachala Mudali St.
Mylapore - MADRAS - 600 001

19-1-1976

Dear Ranga Rao,

నీవు నా గురించి స్రవంతిలో వ్యాసం వ్రాశావని ఎవరో చెప్పగా ఆ స్రవంతి కోసం హైదరాబాదు హిందీ ప్రచార సభ వేమూరి రాధాకృష్ణమూర్తిగారికి వ్రాయగా పంపారు. నేడే అందింది. చదివాను. చాలా గొప్పగా వ్రాశావు.

"తెలుగు సాహిత్యం తెలుగువారందరిదీ - ఆ తరువాత పొలిమేరలు ఎరుగని మానవలోకానిదీ" అన్న మాటలు నిత్యసత్యాలు.

పునర్నవంలోని ఎన్నో కవితలు తీసుకొని నీవు చేసిన వ్యాఖ్య బాగుంది. ముఖ్యంగా "అశ్రుదీపం" ఎవరూ స్పృశించలేదు. నీవు చాలా వివరంగా ఆ కవిత గురించి వ్రాశావు. Thanks.

నీ వ్యాసం అద్భుతంగా ఉంది. Your analysis is correct. నా కవిత ఏదో ఒక రాజకీయ సిద్ధాంతానికీ గానీ, ఏదో ఒక కవితా రూపానికి గానీ కట్టుపడి ఉండక పోవడాన్ని గమినంచినందుకు సంతోషించాను. Thanks.

మొన్న 27-1-76 నాడు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో నా కావ్యగానం ఏర్పాటు చేసాడు M.L. సభ బాగా జరిగింది. గోపాలశాస్త్రి అధ్యక్షులు. వెంకటరామారెడ్డిగారు ముఖ్యఅతిథి. నీ క్షేమసమాచారం వ్రాయించగలవు.

నీ
**దాశరథి**

P.S.
It is a very fine article - comprehensive and analytical.



**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

31-8-1977

ప్రియమిత్రులు
శ్రీ మాదిరాజు రంగారావుగారికి

నమస్కారములు.

మీ 29-8-1977 లేఖ. Thanks.

జూన్ నెల 'స్రవంతి' నాకు వారు పంపలేదు. ఎక్కడైనా సంపాదిస్తాను. ఇంత వివరంగా ఒకొక Poem మీద వ్యాసం వ్రాయ తలపెట్టినవారు లేరు. నీకు నా యెడల గల అనురాగానికీ నీ కార్యదీక్షకీ ధన్యవాదాలు.

నేను ఇప్పుడు Market లో లేని నా పుస్తకాలను ఒక సంపుటిగా ప్రచురిస్తున్నాను.

నీ అభినందనలకు శుభాకాంక్షలకు ధన్యవాదములు.

భవదీయుడు
**దాశరథి**

---

*Kalaprapurna*
**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

5-9-1977

Dear Brother,

నీవు పంపిన "బాల్యం - ఒక సమాలోచనం" అందింది. Thanks.

ఒక Poem ను తీసుకొని విశ్లేషణాత్మకంగా ఈ ధోరణిలో వ్రాసే నూతన ప్రక్రియను నీవే ప్రవేశపెట్టావు.

"జీవితలతాగ్రాన" అన్నదానికి నీ interpretation చాలా సమంజసంగా ఉంది. మన University కి ఒకసారి తీరుబడిగా వస్తాను.

ధన్యవాదములతో
**దాశరథి**

*Kalaprapurna*
**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

5-9-1977

Dear Ranga Rao,

స్రవంతి సెప్టెంబరు సంచిక ఇప్పుడే అందింది. నీ వ్యాసం "ప్రతీకాత్మక కవిత", ప్రణవంలో త్రివర్ణాలను గూర్చినది చదివాను. అద్భుతంగా ఉంది. చాలా లోతుల్లోకి వెళ్ళావు. నీ విశ్లేషణ అనిర్వచనీయం.

Many Thanks. వ్యాసం చాలా బాగుంది.

నీ

**దాశరథి**

---

*Kalaprapurna*
**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

24-9-1977

భాయీ రంగారావ్,

నమస్తే.

ఈ రోజు భారతి (సెప్టెంబర్ సంచిక) సంపాదించి నీ వ్యాసం 'దాశరథి కవితా దర్శనం' చదివాను. చాలా గొప్పగా ఉంది. ధన్యవాదాలు. "ఉషస్సంధ్య" 1950 ప్రాంతంలో వ్రాయబడినట్లు నీవు ఊహించడం సరియైనదే. వ్రాసిన సంవత్సరం - కవిత ఆఖరున వేస్తే బాగుండేది.

నీవంటి సహృదయుడు సమర్థుడు అయిన వ్యాఖ్యాత విమర్శకుడు నా కవితలోని సిద్ధాంతాలను సునిశితంగా పరిశీలించి సుగమంగా పాఠకులకు తెలియ పరచడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

మెడనొప్పి ఇంకా తగ్గలేదు. ఉత్తరం సరిగా వ్రాయలేకపోతున్నాను.

క్షేమ సమాచారం వ్రాయించగలవు. కృతజ్ఞతలతో ...

నీ

**దాశరథి**



*Kalaprapurna*
**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

26-12-1977

Dear Dr. Ranga Rao, నమస్తే.

నూతన సంవత్సర శుభాకాంక్షలు. 1978 మీకు మీ కుటుంబమునకు ఆయురారోగ్య ఐశ్వర్యములను ప్రసాదించుగాక!

డిసెంబరు భారతి నిన్న దొరికింది. నీవు నా కవిత "మేల్కొన్న మనిషి..." గురించి వ్రాసిన పరిశీలనాత్మక వ్యాసం చాలా బాగున్నది. Many Thanks. ఆ కవితలోని అధివాస్తవిక చిత్రాన్ని స్పష్టంగా చూపావు, వ్యాసంలో.

కొత్తరకం మేటి వైద్యుణ్ణి మహాత్ముడుగా నీవు పోల్చుకోవడం చాలా కరెక్ట్. ఎందుకంటే అహింసతో సమరం సాగించి గెలిచినవాడు అతడే ప్రపంచంలో. ప్రపంచంలో ఏ దేశంలో జరగని నూతన ప్రయోగం (కొత్తతరహా ఔషధం) మహాత్ముడే చేశాడు. Your analysis is superb.

ధన్యవాదములు

భవదీయుడు

**దాశరథి**

*Kalaprapurna*
**DASARATHI**

Phone : 423656
13(C), Film Directors' Colony
Kodambakkam, MADRAS - 600 024

12-1-1978

My Dear Dr. Madiraju Ranga Rao, నమస్తే.

నవంబరు భారతి ఈ రోజు దొరికింది. రాజోలు నుంచి తెప్పించాను.

నీవు నా "మస్తిష్కంలో లేబొరేటరీ"పై వ్రాసిన వ్యాసం అద్భుతంగా ఉంది. Kudos! చాలా విశేషాలు చెప్పావు. ఈ వ్యాసాలన్నీ పుస్తకంగా రావాలి.

సంక్రాంతి శుభాకాంక్షలు !

Socio-realism ను గురించి నీవు వ్రాసింది thought provoking గా వుంది. నా ఆరు పుస్తకాల సంపుటి దాశరథి కవిత పేరిట అచ్చైంది. బైండు కావాలి. అంతే. కాగానే పంపుతాను.

నీ
**దాశరథి**

Note : ఇవి దాశరథి "పునర్నవం"కు సంబంధించినవి. వ్రాసిన లేఖల్లో కొన్ని మాత్రమే. మిగతావి సందర్భాన్నీ, విషయాన్ని అనుసరించి ప్రచురించడం జరుగుతుంది.

- ఎడిటర్